# సర్వాంగకవచము

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

**మూలవాక్యము:- ఎఫె 6:13** అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చిన వారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి,

**పరిచయము:- కవచము :** దేవుడు సృష్టి ఆరంభములో ఆదాము మరియు హవ్వలను చేసినప్పుడు మన దేహమును ఎండ నుంచి, వాన నుంచి, చలి నుంచి రక్షించడానికి, దేవుడు ఒక కవచాన్ని చర్మము రూపంలో ఏర్పాటు చేసారు. ఆ చర్మము మనకు ఒక కవచములాగా పని చేస్తుంది. అయితే దేవుని బిడ్డలు ధరించవలసిన కవచము వేరొకటి ఉంది. అది ఏమిటో వాక్యములో చూద్దాం.

కవచములు ప్రాముఖ్యముగా రెండు రకములు:- 1. శారీరక కవచము.
2. ఆత్మీయ కవచము.

**శారీరక కవచము:** శారీరక కవచము శరీరములోని భాగములను సంరక్షించడానికి కప్పి ఉండేది లేదా వాడేది.

**ఆత్మీయ కవచము:** ఈ కవచము మనలను ఆత్మీయంగా సంరక్షించడానికి దేవుడు ఏర్పాటు చేసిన కవచము.

**కవచము ఎప్పుడు ధరించాలి:** శత్రువు నుండి వాడి ఆయుధముల నుండి సంరక్షించుకొనుటకు మరియు యుద్ధము చేసేటప్పుడు కవచము ధరించాలి.

**పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో కవచము ఎప్పుడు ఎవరు ధరించారో పరిశీలిద్దాం.**

**1. యుద్ధ కవచము:- 1సమూ 17:5** అతని తల మీద రాగి శిరస్త్రాణముండెను, అతడు యుద్ధకవచము ధరించి యుండెను, ఆ కవచము అయిదు వేల తులముల రాగి యెత్తుగలది.

గొల్యాతు ధరించిన యుద్ధకవచము ( ఈ కవచాన్ని రాగితో చేసినట్టు మనము గమనించవచ్చు.)

**2. సౌలు కవచము ఫిలిష్తీయులు దోచుకొనుట:- 1దిన 10:9** అతని కవచమును దోచుకొని, అతని తలను అతని ఆయుధములను తీసికొని పోయి ఫిలిష్తీయుల దేశమంతట వాటిని త్రిప్పి, జరిగిన దానిని విగ్రహములకును జనులకును చాటించిరి.

**3. నెహెమ్యా కాలములో పనివారు సైతము కవచము ధరించి పని చేయుచుండిరి:- నెహె 4:16** అయితే అప్పటి నుండి నా పని వారిలో సగము మంది పనిచేయుచు వచ్చిరి, సగము మంది యీటెలును బల్లెములును విండ్లును కవచము లును ధరించిన వారై వచ్చిరి; అధికారులు యూదులలో ఆ యా యింటి వారి వెనుక నిలిచిరి.

**ప్రభువు ధరించిన కవచము:-**

**ప్రభువు నీతిని కవచముగా ఆయన ధరించుకొనెను:- యెష 59:17** నీతిని కవచముగా ఆయన ధరించుకొనెను రక్షణను తలమీద శిరస్త్రాణముగా ధరించుకొనెను.

Note:- కవచము ధరించిన వాడు యుద్ధమునకు సిద్ధపడిన వానితో సమానము.

దేవుడు ఆయన బిడ్డలమైన మనలందరిని కూడా ఒక కవచమును ధరించుకోమన్నారు. కవచము యుద్ధము చేసేవారు కూడా ధరించాలి. మనము ఎందుకు అన్న ప్రశ్న రావచ్చు. అవును మనము యుద్ధము చేస్తున్నాము. ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు, నిత్యము. మనము యుద్ధము చేయాలి. ఆ యుద్ధము జయించాలి అంటే దేవుడిచ్చు సర్వాంగ కవచమును మనము ధరించాలి.

అయితే కవచమును ధరించేముందు బలవంతులు కావాలి:

**ఎఫె 6:10** తుదకు ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయనయందు బలవంతులైయుండుడి.

**మనము ఎవరితో పోరాడాలి:-**

**1. అపవాది తంత్రములును:-**

**ఎఫె 6:11** మీరు **అపవాది తంత్రములను** ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.

**2. ప్రధానులతోను:-**

**ఎఫె 6:12** ఏలాయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని **ప్రధానులతోను**, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము.

**3. అధికారులతోను:-**

**ఎఫె 6:12** ఏలాయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, **అధికారులతోను**, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము.

**4. ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను:-**

**ఎఫె 6:12** ఏలాయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, **ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను**, ఆకాశమండమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము.

**5. ఆకాశమండమందున్న దురాత్మల సమూహములతోను:-**

**ఎఫె 6:12** ఏలాయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాథులతోను, **ఆకాశమండమందున్న దురాత్మల సమూహములతోను** పోరాడు చున్నాము.

**ఎప్పుడు పోరాడాలి:-**

**ఆపద్దినము:-**

**ఎఫె 6:13** అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చిన వారై నిలువ బడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి,

ఆపద్దినము అనగా ఆపద లేదా అపాయము ఏ దినము సంభవించునో తెలియదు. మనము ఊహించకుండ ఏ దినము ఆపద సంభవించునో ఆ దినమును ఆపద్దినము అంటారు. సాతాను ఏ దినము మనలని ఏమి చేయాలా అని ఎదురుచూస్తుంటాడు జాగ్రత్త!

కాబట్టి రానున్న దినములలో మనము ఎన్నో పోరాటములు చేయవలసి ఉంటుంది. ఆ పోరాటాలు, యుద్ధాలు జయించాలి అంటే దేవుడిచ్చిన ఆ సర్వాంగ కవచమును తప్పక ధరించాలి.

పౌలు క్రొత్త నిబంధన కాలములో గొప్ప పోరాట యోధుడు. దేవుని పని కోసం, సువార్త నిమిత్తము నిరంతర ము చేసిన వ్యక్తిగా మనము పౌలును చూడవచ్చు. పౌలు ఎఫెస్సీ సంఘమునకు వ్రాస్తున్నప్పుడు ఈ

సర్వాంగ కవచము ను వివరించినారు. నిజముగా ఈ సర్వాంగ కవచమును ధరించి యుద్ధము చేసినాడు కాబట్టి పౌలు ఎప్పుడు ఓడిపోలేదు.

మరి పౌలు లాగా సేవ చేయాలి అన్న ఆశ ఉందా? అయితే ఆ కవచమును ధరించుకుందామా? అది ఎలాగునో వాక్యములో చూద్దాం.

**ఎలాగనగా?**

1. నడుముకు – సత్యము అను దట్టీ
2. మైమరువుగా – నీతి
3. పాదములకు – సమాధాన సువార్త వలనైన సిద్ధమనస్సు అను జోడు
4. చేతి డాలు – విశ్వాసము
5. శిరస్త్రాణము – రక్షణ
6. ఖడ్గము – దేవుని వాక్యము

ఈ లెంటు పూర్తి అయ్యేసరికి దేవుడిచ్చిన సర్వాంగ కవచమును ధరించుకొని దేవుని సువార్త విషయములో యుద్ధము చేసి ఆయనకు సమ్మకమైన దాసులుగా జీవించుదాం. అట్టి కృపను దేవుడు మనకు అనుగ్రహించును గాక!

ఆమేన్... ఆమేన్... ఆమేన్...